మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 22 జూన్ 2024 పేజీలు 8

## కల్వకుర్తిలో అన్యక్రాంతమవుతున్న
# మున్సిపల్ స్థలాలు..!

- స్వాధీనం చేసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం
- అక్రమార్కులకు అండగా నిలుస్తున్న మున్సిపల్ అధికారులు..?
- స్థలం గుర్తించిన నేటికీ చర్యలు చేపట్టని వైనం
- కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి కుమ్మక్కయ్యారని ఆరోపణలు
- మామూళ్ల మత్తులో తూగుతున్నారనే విమర్శలు

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్‌కు సంబంధించిన స్థలాలు అన్యక్రాంతమవుతున్న మున్సిపల్ అధికారులకు మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదని ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలోని సర్వేనెంబర్ 54/ఏ అఖిలా బేగం వెంచర్ లో 1400 గజాల మున్సిపల్ స్థలాన్ని ఓ కౌన్సిలర్ భర్త, బీఆర్‌ఎస్ నేత ఆక్రమించుకున్నారని గత మూడు నెలల క్రితం మున్సిపల్ అధికారులు గుర్తించినప్పటికీ ఇప్పటివరకు పరిశీలనకే పరిమితమైంది తప్ప ఆ స్థలంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అక్రమార్కులకు మున్సిపల్ అధికారులు అండగా ఉన్నారని చెప్పవచ్చు..! గత ప్రభుత్వం అండదండలతో అనేక అక్రమాలకు పాల్పడిన సదరు వ్యక్తిని ఇప్పటివరకు అధికారులు కాపాడుకుంటూ రావడంపై చర్చనీయాంశమయ్యింది, కోట్లు విలువ చేసే మున్సిపల్ స్థలాన్ని ఇప్పటివరకు అధికారులు స్వాధీనం చేసుకోకపోవడంపై సార్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి, కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని వెంచర్ లను పున : పరిశీలించాలని టౌన్ ప్లానింగ్ కు గతంలో మున్సిపల్ కమిషనర్ ప్రకటనలు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఆ ప్రకటనలు ప్రకటనలుగానే ఉన్నాయి తప్ప చర్యలు మాత్రం శూన్యం, ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులే అక్రమార్కులకు వంత పాడుతుంటే, అధికారుల తీరు ఏ విధంగా ఉందో తెలుస్తుంది, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి కుమ్మక్కై పట్టణంలోని


ఫైల్ ఫోటో

**ఈ వెంచర్ పై మీకు ఇష్టం వచ్చింది రాసుకోండి..**



54/ ఏ వెంచర్ పై గత మూడు నెలల నుండి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో విషయంపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి విజయ్ కుమార్ ను సూర్యప్రతినిధి చరవానిలో వివరణ అడగగా 54/ఏ వెంచర్ పై చర్యలకు మరింత సమయం పట్టే అవకాశం ఉంది, ఎన్ని రోజులు పడుతుందో తెలియదు, సర్వే చేయించేందుకు చుట్టుపక్కల వెంచర్ల యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగింది, ఈ వెంచర్ లో ప్లాట్ల రాళ్ళను తొలగిద్దామన్న కమిషనరే చేయనిస్తలేదు, సర్వే వచ్చిన తర్వాతే రాళ్లు తొలగించాలని చెప్తున్నారు,

**- విజయ్ కుమార్, కల్వకుర్తి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి**

మిగతా 2లో

## ప్రజలకు సేవలు అందించడంలో
# అలసత్వం వహించొద్దు
### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజలకు సేవలు అందించడంలో అలసత్వం వద్దని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఐ.డి. ఒ.సి లోని సమావేశ మందిరంలో విద్యా, వైద్యం, విద్యుత్, ఇరిగేషన్ శాఖల పై సమీక్ష నిర్వహించారు. జూన్ 22 న రాష్ట్ర అబ్కారీ , పర్యాటక శాఖ మంత్రి వనపర్తి జిల్లా పర్యటన ఉంటుందని, ముఖ్యమైన శాఖల పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక్కో శాఖ పరంగా సమీక్ష నిర్వహిస్తూ నిర్దేశించిన లక్ష్యాలు, పూర్తి చేసినవి, సమస్యల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**విద్యుత్ శాఖ :** జిల్లాలో సబ్ స్టేషన్ల స్థితిగతులు, కొత్త సబ్ స్టేషన్ల భూ కేటాయింపు ఇతర సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ తీగల లైన్ షిఫ్టింగ్, లోవోల్టేజ్ ఉన్న గ్రామాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ట్రెజరీ చెక్కులు ఇవ్వడం జరుగుతుందని, పని ప్రారంభించడంలో ఆలస్యం చేయొద్దని ఆదేశించారు.

**విద్యా శాఖ :** బడిలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని ఆదేశించారు. గత సంవత్సరం విద్యార్థుల సంఖ్య, బడిబాట సందర్భంగా ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు , నోట్ పుస్తకాలు, ఏక రూప దుస్తులు అందించే ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.

**వైద్య శాఖ :** జనవరి నుండి మే, 2024 మాసం వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వచ్చిన ఔట్ పేషెంట్ ల సంఖ్య, ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేసిన సంఖ్య, కారణాలతో కూడిన నివేదికను సిద్ధం చేసి అందజేయాల్సిందిగా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.



**ఇరిగేషన్ :** ఇరిగేషన్ కు సంబంధించి రిజర్వాయర్లలో నీటి లభ్యత, కాలువల్లో పూడిక తీత, భూసేకరణ తదితర అంశాలతో కూడిన నివేదికను అందజేయాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యా, వైద్యం, విద్యుత్తు, ఇరిగేషన్ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## మాతృ మరణాలు జరగకుండా నివారించాలి
### - జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా నివారించాలని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం ఐడిఓసి(కలెక్టరేట్) లోని సమావేశ మందిరంలో మాతృ మరణాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసవ సమయంలో వివిధ కారణాలతో మరణిస్తున్న గర్భవతులను, సరైన సమయంలో మెరుగైన వైద్యం అందించి సంరక్షించాలన్నారు. వైద్య చికిత్సలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండ కూడదని, డాక్టర్లకు వైద్య సిబ్బందికి సరైన శిక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాతృ మరణాలు జరగకుండా నివారించాలని ఆమె సూచించారు జిల్లాలో 2021బి22 సంవత్సరం లో 27, 2022-23 సంవత్సరంలో 11, 2023-24 సంవత్సరంలో 11 మాతృమరణాలు సంభవించినట్లు, ఈ మరణాలకు ప్రసవ సంబంధ కారణాలు, ఇతర కారణాలతో జరిగినట్లు తెలిపారు. సమీక్షలో మరణాల కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారులు, మరణించిన వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు చేస్తూ,సరైన సమయంలో వైద్యం అందిస్తూ, తీసుకోవాల్సిన పోషకాహారం పై గర్భవతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రసవానంతరం ప్రతి కేసును పర్యవేక్షణ చేయాలన్నారు. ఇడిడి కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఏఎన్సి పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. సీరియస్ కేసుల విషయంలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉంటూ, అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మాతృ ఆరోగ్య సంరక్షణ ప్రోగ్రాం అధికారి డా.భాస్కర్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కృష్ణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జీవన్, మాతా సంరక్షణ కేంద్రం హెచ్ఓడి డా.రాధ, ఐ.ఎం. ఏ అధ్యక్షులు డా.రాం మోహన్, వైద్యాధికారులు, ఏఎన్ఎం, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి బాలికల వసతిగృహం సందర్శించిన నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని భీంనగర్‌లోని ప్రభుత్వ బి.సి.బాలికల వసతిగృహాన్ని జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితతో కలిసి నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి సందర్శించారు. జిల్లా బి.సి.వెల్ఫేర్ అధికారులతో పాటు హాస్టల్ గదులు, మరుగుదొడ్లు, భోజన శాలను పరిశీలించి, విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. అనంతరం జెడ్పి చైర్ పర్సన్ సరిత సహకారంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు మల్లు రవి చేతులమీదుగా అందజేసినారు. వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని, సమస్యలను జిల్లా స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకుడు గంజిపేట్ శంకర్, ధరూర్ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, ఓబిసి అధ్యక్షుడు నల్లారెడ్డి, కౌన్సిలర్లు నరహరి గౌడ్, ఎల్లప్ప, మహ్మద్ ఇసాక్, నాగేంద్ర యాదవ్, డిటిడిసి నర్సింహులు, పులిపాటి వెంకటేష్, తుమ్మల నర్సింహులు,మాల శ్రీనివాసులు, నాగ శంకర్, కొటేష్,అచ్చన్న గౌడ్, బంగీ సుదర్శన్, ఆనంద్ గౌడ్, కొత్త గణేష్, నాగులు యాదవ్, కృష్ణయ్య గౌడ్, కమ్మరి రాము, కరాటే సత్యం, ఇమ్మనేయిల్, కుమారి నారాయణ, డిబిసిడిఓ శ్వేత ప్రియదర్శిని, హాస్టల్ వార్డన్ ప్రమీల ,జయరాం నాయక్, మధుసూదన్ తదితరులు ఉన్నారు.



## మున్సిపల్ స్థలాలు.!

(మొదటిపేజీ తరువాయి)

అక్రమ వెంచర్లకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి, అక్రమాలకు పాల్పడే రియల్ వ్యాపారులు ఇచ్చే మామూళ్ల మత్తులో మున్సిపల్ అధికారులు తూగుతున్నారనే చర్చ కల్వకుర్తిలో జోరుగా సాగుతుంది, ఈ విషయంపై ఎన్నో మార్లు మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారికి సూర్య ప్రతినిధి వివరణ అడగగా ఒకరిపై ఒకరు సాకులు చెబుతూ దాటవేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని చెప్పవచ్చు, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వీడి అక్రమణకు గురైన మునిసిపల్ స్థలాలను గుర్తించి స్వాధీనం చేసుకుని, ప్రజల అవసరాల నిమిత్తం అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు పేర్కొంటున్నారు, కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో ఉన్న అక్రమ వెంచర్లపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మూడవ రోజు శ్రీ జ్ఞానాంభిదేవికి పుష్పాభిషేకం



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజీ దగ్గర సుప్రసిద్ధమైన శైవక్షేత్రం కోటి లింగేశ్వర దత్త దేవస్థానంలో శుక్రవారం బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు జ్ఞానాంభిక దేవికి పుష్పాభిషేకం, శ్రీ చక్రానికి కుంకుమార్చన నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఆనంద్ జ్యూవెలరీ వర్క్స్ కొత్తకోట వారు అన్నదానం నిర్వహించారు.

## ఏరువాక పండగ విశిష్టత



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** వర్షఋతువులలో జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమిను తెలుగు రైతులు ఏరువాక పున్నముగా జరుపుకుంటారు. తొలకరి జల్లుల ఆగమనంతో రైతులు ఆనందోత్సవాల మధ్య అరక దున్నటంతో పొలం పనులు మొదలు పెడతారు. ఏరు అంటే దున్నడానికి సిద్ధం చేసిన నాగలి అని ఏరువాక అంటే దున్నడానికి ప్రారంభంని అర్థం. అంటే వ్యవసాయం మొదలుపెట్టడం సంప్రదాయకంగా రైతులు ఏరువాక పున్నమిని పండుగలాగా జరుపుకుంటారు. ఆరోజు ఎద్దులను కడిగి చక్కగా అలంకరిస్తారు. వాటికి పొంగలి పెడతారు అనంతరం రైతులందరూ సమూహికంగా ఎద్దులను తోలుకొని పంట పొలాలకు వెళ్లి దుక్కి దున్నుతారు. ఆరోజున ఆడపడుచులు పుట్టింటికి వస్తారు. ఈ పండుగనాలు చేసే మరో ముఖ్యమైన వేడుక ఎడ్ల పందాలు ఎద్దులను బాగా అలంకరించి బ్యాండ్ వైద్యాలతో ఊరిలో ఉన్న చావుడి చుట్టూ తిప్పుతారు. పండుగ సందర్భంగా బండలాగుడు బల ప్రదర్శన పోటీలను కూడా నిర్వహిస్తారు. ఈ పండుగను యువకులు పెద్దలు రైతులు కలిసిమెలిసి సంతోషంగా జరుపుకుంటారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ - మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ద్వారానే ప్రజల సంక్షేమాన్ని,అభివృద్ధిని సాధిస్తామని నమ్మి రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ 13వ వర్ధంతిని జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి నిరంజన్ రెడ్డి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె రవి, నాయకులు ఉంగ్లం తిరుమల్, స్టార్ రహీమ్, గోవర్ధన్ చారీ, వేంకటేశ్వర చారీ, మహేశ్వర్ రెడ్డి, సయ్యద్ , జమీల్, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, జానంపేట్ శ్రీను, పునగంటి సురేష్ , స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు గన్నోజు మోహన్ చారీ, రమేష్ చారీ, చాణక్య చారీ, మోనేష్ చారీ, బ్రహ్మ చారీ, మల్లికార్జున చారీ, నారాయణ్ దాస్ పవన్, కపిలవాయి ప్రసాద్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# కొండారెడ్డి పల్లిలో ప్రాథమిక పశు వైద్య కేంద్రం ప్రారంభం

### - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**వంగూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధి క్రింద మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి నూతనంగా బాధ్యతలు తీసుకొని విచ్చేసిన జిల్లా కలెక్టర్ సంతోష్ కు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తో పాటు సంబంధిత శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామ అభివృద్ధి పనుల పై సీఎం రేవంత్ రెడ్డి నివాసంలోఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరైన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల విస్తరణ రోడ్ల మరమ్మతులపై పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి శాఖ ఇంజనీర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల భవనాల నిర్మాణాల నమూనాలు వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. గృహ జ్యోతి పథకం కింద దారిద్రరేఖకు దిగువనున్న పేద కుటుంబాలకు విద్యుత్ సౌకర్యాన్ని నా కల్పించే దిశగా విద్యుత్ అధికారులు పని చేయాలని అన్నారు.మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికి మంచి నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు నీటి ట్యాంకుల నిర్మాణాలకు పైపులైన్ల పనుల నిమిత్తం అవసరమైన నిధుల ప్రతిపాదన పంపాలని సంబంధిత అధికారులకు తెలిపారు. నియోజకవర్గంలో మంజూరైన చెక్ డ్యాముల నిర్మాణ పనులు అటవీ శాఖ భూములలో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో పశువైద్యశాల బీసీ కమ్యూనిటీ హాల్ గ్రంథాలయ భవనము గ్రామపంచాయతీ భవనం ఆధునీకరణ ఎస్సీ కమ్యూనిటీ భవన పూర్తి నిర్మాణం మహిళా సంఘాల భవన నవీకరణ మరమ్మతులు అధునాతన ఎల్ఈడి వీధి దీపాలు రోడ్డు డివైడర్లు నూతన బస్టాండ్ నిర్మాణం చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు రైతు వేదిక ఆధునికరణ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం పాలసీతలీకరణ కేంద్రం వంగూరు నుండి జూపల్లి వరకు నూతన బీటీ రోడ్డు నేషనల్ హైవే కొండారెడ్డి పల్లి నుండి జంగారెడ్డిపల్లి వరకు రోడ్డు నిర్మాణం మండల అధికారుల కార్యాలయ కాంప్లెక్స్ 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు వ్యవసాయ ఉత్పత్తుల కావలసిన గోడౌన్ నిర్మాణం కెనాల్ మరమ్మతులు అర్హులైన వారికి గృహాల మంజూరు వివిధ శాఖల ద్వారా కొండారెడ్డిపల్లి గ్రామంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు కావలసిన ప్రతిపాదనల పై అధికారులతో చర్చించారు. అనంతరం కొండారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జీవీ రమేష్ తాసిల్దార్ కిరణ్మయి పి ఆర్ డి ఈ చంద్రకళ ఆర్ అండ్ బి డి ఈ నాగమణి ఏ ఈ మణిపాల్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి పండిత్ రావు లాలు యాదవ్ పులిజాల కృష్ణారెడ్డి వేమారెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి ఆనంద్ రెడ్డి వెంకటయ్య సంబంధిత శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ. డిష్ బాల్ రెడ్డి. ఏఎస్ హార్డ్ వేర్ జహంగీర్. సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ డిష్ బాల్ రెడ్డి జహంగీర్ ను అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్లో నాణ్యమైన విద్యా లభిస్తుందని ప్రవేట్ స్కూల్లో చదివిన విద్యార్థులకు నాణ్యమైన విద్య లభించదని అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్నటువంటి విద్యార్థులకు ప్రతి ఒక్కరికి కూడా ఆగస్టు 15లోగా బూట్లు అందించడం జరుగుతుందని వారు అన్నారు విద్యార్థులకు పుష్టికరమైన పుష్టికరమైన భోజనాన్ని నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు గవర్నమెంట్ స్కూల్లో అన్ని సౌకర్యాలు సమకూర్చాలని లేనియెడల తమరి దృష్టికి తీసుకురావాలని వారు అన్నారు ప్రైవేట్ స్కూల్లో బోధించే ఉపాధ్యాయులు తక్కువ చదువులు చదువుకొని ప్రైవేట్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు పని చేస్తారని ప్రభుత్వ స్కూళ్లల్లో ఉపాధ్యాయులు ఉన్నత సదువులు చదివి విద్యార్థులకు మంచి బోధన అందిస్తారని కవున తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మంజులాదేవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి స్థానిక ఎంపిటిసి మహమ్మద్ గౌస్ నాయకులు రబ్బాని సాయిలు అశోక్ రాములు పర్వతాలు అధ్యాపకులు ఆయా గ్రామాల నుండి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మూడు రోజుల నుండి మధ్యాహ్నభోజనం పెట్టడం లేదని రాస్తారోకో



**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గత మూడు రోజుల నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడం లేదని నిరసిస్తూ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు డేగ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అమ్రాబాద్ మద్దిమడుగు ప్రధాన రహదారిపై బైటాయించి విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు, ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు డేగ అనిల్ కుమార్ మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టకపోవడంతో విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని మధ్యాహ్న భోజనం పై ప్రధానోపాధ్యాయులను అడుగుతే ఇళ్ల వద్దతినీ రాండని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆయన ఆరోపించారు, అయితే వెంటనే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని ఎంఈఓ హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీనివాసులు, వివేకానంద యువజన సంఘం మండల అధ్యక్షులు ప్రశాంతచారి, రాము యాదవ్, రమేష్ యాదవ్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు అందించే విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువుకున్నా ప్రభుత్వ బాలుర పాఠశాలను శుక్రవారం నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తో కలిసి సందర్శించారు. ఇంచార్జీ డీఈవో,గోవిందరాజులుతో ప్రభుత్వ పాఠశాల మౌళిక వసతులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా డిఈఓ డాక్టర్ గోవిందరాజులు ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఎంపీ డాక్టర్ మల్లు రవిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు నిలిపివేయాలంటూ రైతుల ఆందోళన



**గండీడ్ మేజర్ న్యూస్:** అంచన్‌పల్లి గ్రామ సమీపంలో167 జాతీయ రహదారి నిర్మాణ పనులు నిలిపివేయాలంటూ రైతులు ఆందోళన చేశారు.శుక్రవారం రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా టోల్ గేట్ నిర్మాణం కోసం పనులు జరుగుతుండగా రైతులు అడ్డగించి న్యాయం చేసే వరకు పనులు కొనసాగించరాదు అని ఇప్పటికే రోడ్డు నిర్మాణం కోసం ఇరువైపులా 100 ఫీట్ల వరకు భూమి తీసుకున్నారు.మళ్లీ టోల్ గేట్ నిర్మాణం మా భూముల్లో చేపడితే మిగతా భూమి మొత్తం పోతుంది.ఈ భూమిని మా జీవన ఆధారంగా చేసుకొని బ్రతుకుతున్నామని మా భూమిలో నిర్మాణాలు చేపడితే సహించేది లేదని అధికారులు మాకు న్యాయం చేసిన తర్వాతనే నిర్మాణ పనులు చేపట్టాలని రైతులు ఆందోళన చేశారు.ఎమ్మార్వో నాగలక్ష్మి రైతులతో మాట్లాడి పై అధికారుల దృష్టికి తీసుకుపోతానని రైతులందరికీ న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని అందరూ సమన్వయం పాటించాలని అన్నారు.

## ఉద్యోగ బదిలీ సన్మాన మహోత్సవం



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండలంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో పనిచేస్తున్న బ్యాంక్ మేనేజర్ తమిళ్ వేందన్ ఉద్యోగరీత్యా కోయిల్ కొండకు బదిలీ అయిన సందర్భంగా ఘనంగా శాల్వతో సన్మానించారు. కౌకుంట్ల మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ, ఉద్యోగరీత్యా బదిలీపై వెళ్తున్న మేనేజర్ తమిళ్ వెంధన్ సేవలు మండల ప్రజలు మరువలేని అని అన్నారు. ఈ మూడు సంవత్సరాలు విధులు నిర్వహించి, ఎంతో అభివృద్ధి చేసి, కౌకుంట్ల మండల బ్యాంకు కు మంచి పేరు తీసుకొచ్చిన మేనేజర్ కి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కిష్టన్న, నాయకులు తుమ్మల శేఖర్ రెడ్డి, షేక్ అబ్దుల్ జాంగిర్, నీలి ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, కోట్ల రవికుమార్ రెడ్డి, పి .ఆంజనేయులు, బడుగుల శ్రీనివాసరెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ మాధవరెడ్డి, క్యాషియర్ జాషువా, వివో ఏలు, బ్యాంక్ సిబ్బంది, గ్రామ ప్రజలు, మహిళలు, రైతులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలు అందించిన ఏఎన్ఎం వరలక్ష్మి



**ఐజ, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పీ.వరలక్ష్మి ఉత్తమ సేవలు అందించిందని ప్రత్యేక వైద్యాధికారి డాక్టర్ మధుబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఏఎన్ఎం వరలక్ష్మి ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమాన్ని పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుబాబు మాట్లాడుతూ ఆమె ఉద్యోగం వచ్చినప్పటి నుంచి ఐజా మండలంలోని పలు గ్రామాల్లో విధులు నిర్వహించారు విధుల్లో భాగంగా ప్రతి కార్యక్రమాన్ని 100% నిర్వహించేదని అన్నారు. ప్రజలతో మమేకమై ఉత్తమ సేవలు అందించిందని కొనియాడారు. అలాగే తోటి ఉద్యోగులు ఆమె గురించి గొప్పగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పి హెచ్ ఎన్, సూపర్వైజర్లు, ఉన్నత అధికారులు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్

### - బిఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** తెలంగాణ సిద్ధాంత కర్త అని బిఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్ ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను ఆయన కొనియాడారు.

### హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్- 2,డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్

# పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### - సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి





**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2, డివిజనల్ అకౌంట్స్ అధికా రుల పరీక్షలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సాఫీగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అధికారులకు సూచించారు. ఈ నెల 24 నుండి 29వ తేదీ వరకు జరుగనున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల వెల్ఫేర్ ఆఫీసర్ల నియామక రాత పరీక్షతో పాటు, ఈ నెల 30 నుండి జూలై 04 వరకు కొనసాగనున్న డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ (డైరెక్టరేట్ ఆఫ్ వర్క్స్ అండ్ అకౌంట్స్ లో వర్క్స్ (గ్రేడ్ 2) నియామక రాత పరీక్షను పురస్కరించుకుని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశమందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్, డిపార్ట్మెంటల్ అధికారులు,గుర్తింపు అధికారులకు పరీక్ష నిర్వహణపై శిక్షణా అవగాహన సమావేశం నిర్వహించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2 పరీక్షలు, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నియామక రాత పరీక్షలో నిర్ణీత తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు కొనసాగుతాయన్నారు. అభ్యర్థులు కాలిక్యులేటర్లు, గణిత పట్టికలు, లాగ్ బుక్‌లు, పేజర్లు, సెల్ ఫోన్‌లు, టాబ్లెట్‌లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్, లాగ్ టేబుల్‌లు, వాలెట్, హ్యాండ్ బ్యాగ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్స్, చార్ట్‌లు, లూజ్ షీట్‌లు తీసుకు రావడానికి అనుమతించరని, లేదా ఏదైనా ఇతర గాడ్జెట్‌లు లేదా రికార్డింగ్ సాధనాలు వారి శరీరం లేదా పాకెట్‌లపై, కలిగి ఉండటం వలన పరీక్షకు అభ్యర్థిత్వం చెల్లుబాటు కాకుండా పోతుందని,అభ్యర్థి చెప్పులు మాత్రమే ధరించాలని, బూట్లు ధరించి రావద్దని ఆమె సూచించారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రం లోపలకు ఉదయం సెషన్ కు ఉదయం 8:30 నుండి, మధ్యాహ్నం సెషన్‌కు మధ్యాహ్నం 1 గంట నుండి గుర్తింపు,ధృవీకరణ అనుమతించడం జరుగుతుందని,వారికి కేటాయించిన పరీక్ష హాల్ లో బయో మెట్రిక్ సంగ్రహిస్తారని, అభ్యర్థులెవరూ బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా బయో మెట్రిక్ సంగ్రహించే వరకు పరీక్ష హాల్ నుండి బయటకువెళ్లకూడదని తెలిపారు.పరీక్ష హాల్ లోపల చెక్-ఇన్ విధానంలో బయోమెట్రిక్ సమాచారం, అతని/ఆమె ఫోటో మరియు అభ్యర్థుల ఎడమ చేతి బొటన వేలి ముద్ర ఉంటాయని, కాబట్టి, అభ్యర్థులు తమ చేతులు/కాళ్లపై మెహందీ, ఇంక్, టాటూలు మొదలైన ఎలాంటి బాహ్య మెటీరియల్‌ను అప్లై చేయవద్దని సూచించారు. పరీక్షలు సాఫీగా కొనసాగేలా చీఫ్ సూపెరింటెండెంట్లు తో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, డిపార్ట్మెంటల్ అధికారులు, గుర్తింపు అధికారులు టి.జి.పి.ఎస్.సి జారీ చేసిన నిబంధనలు పాటించి సకాలం లో పరీక్ష కేంద్రం కు చేరుకొని విధులు బాధ్యతతో నిర్వర్తించాలని సూచించారు. డిపార్ట్మెంటల్ అధికారులు పరీక్షా కేంద్రాలను సందర్శించి చీఫ్ సూపరింటెండెంట్ తో మాట్లాడి పరీక్షా కేంద్రాలలోని పరీక్ష గదులలో సి.సి. కెమెరాల ఏర్పాటు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, మంచినీరు, సీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థులను చెకింగ్, హాల్ టికెట్ పరిశీలనకు గుర్తింపు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని,మహిళా అభ్యర్థుల చెకింగ్ కు ప్రత్యేకంగా మహిళలను ఏర్పాట్లు చేయాలని అన్నారు. అధికారులు అందరు సమన్వయంతో పనిచేయాలని, పరీక్షల నిర్వహణ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లా కేంద్రంలో భారీ చోరీ

### - 30 తులాల బంగారం, 15 తులాల వెండి, రూ.3.50 లక్షలు గల్లంతు - కట్టడి చేయడంలో పోలీసులు విఫలం





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వేద నగర్ కాలనీలో గురువారం రాత్రి దొంగ తనం జరిగింది. ఇందుకు సంబంధించి బాధితుల కథనం మేరకు.. కాలనీకి చెందిన వస్త్ర వ్యాపారి ప్రతాప్ కుటుంబ సభ్యులతో కలిసి నంద్యాలకు వెళ్లారు. అదే అదునుగా చూసి దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉంచిన రూ.3.50 లక్షలు నగదు, 30 తులాల బంగారం, 15 తులాల వెండి అపహరించుకు వెళ్లారు. ఇంటి డోర్ తెరిచి ఉన్న అనుమానంతో స్థానికులు గమనించి యజమానికి సమాచారం ఇచ్చారు. ప్రతాప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. పోలీసులపై ఎమ్మెల్యే ఆగ్రహం : గద్వాల జిల్లా కేంద్రంలోని వేదనగర్ లో చోరీ జరిగిన ఇంటిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. గురువారం రాత్రి చోరీ జరిగితే పోలీసులు శుక్రవారం ఉదయం సంఘటన స్థలానికి రావడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రత కల్పించాల్సిన పోలీసులు నిద్రావస్థలో ఉన్నారని మండి పడ్డారు. జిల్లా కేంద్రంలో రోజు రోజుకు దొంగతనాలు పెరిగి పోతున్నాయని. ప్రజల్లో అభద్రతా భావం పెరుగుతున్నదన్నారు. ఎమ్మెల్యే వెంట.. సీనియర్ నాయకుడు గడ్డం కృష్ణారెడ్డి, ఎంపిపి విజయ్, వైస్ చర్మన్ బాబర్, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, నరహరి, గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, నాయకులు అజయ్, రిజ్వాన్, మోబిన్, విజయ్, విరేష్, శ్రీనివాస్, రామచంద్రుడు ఉన్నారు.

# నిందితులను పట్టుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

### - నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, జెడ్పిచైర్‌పర్సన్ సరిత



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని వేదన నగర్‌లోని వీర ప్రసాద్ ఇంట్లో పట్టపగలు జరిగిన దొంగతనం పై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత కుటుంబ సభ్యులు నంద్యాల కు వెళ్లి రాత్రి ఇంటికి వచ్చేసరికి దొంగతనం జరిగినట్టు బాధితులు నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి, జెడ్పిచైర్ పర్సన్ సరితలకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మల్లు రవి మరియు సరిత బాధితుల ఇంటికి వెళ్లి దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది. బాధితులతో మాట్లాడి వారిని పరామర్శించి, పోలీసు యంత్రాంగం త్వరితగతిన నిందితుల నుంచి చోరీ అయి వస్తువులు, నగదును రికవరీ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పోలీసు లకు సూచించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి, పులిపాటి వెంకటేష్, ఇసాక్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, కొత్త గణేష్, షాష, మేస్త్రీ కృష్ణ తదితరులు ఉన్నారు.

## జమ్ములమ్మ దేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతి నిధి, మేజర్ న్యూస్:** పట్టణంలోని 23వ వార్డులో గల జమ్ములమ్మ దేవతను శుక్రవారం ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి దర్శించుకున్నారు. పట్టణంలో ఎంతో ప్రత్యేక మహిమగల జమ్ములమ్మను మృగశిర కార్తె శుక్రవారం రోజున దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని గ్రామ దేవతలను ఆరాధించు కోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ భువనేశ్వరి శ్యాము, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు వెంకటేష్, సత్యనారాయణ, జంపన్న, భాష నాయక్, లక్ష్మీ రవి యాదవ్, పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎల్ఎన్ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సీ ఎస్టీ లకు రిజర్వేషన్ కల్పించాలి



**దావంరగిద్ద మేజర్ న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్టి ఎస్సీ లకు రిజర్వేషన్ కల్పించాలని కాన్ కుర్తి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీఓ శ్రీధర్ కు విన్నతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ మా గ్రామంలో ఎస్సీల జనాభా దాదాపుగా 800 వందల పై చిలుకు ఉందాని మాకు రాజకీయంగా అవకాశం కల్పించాలన్నారు అశోక్ మహేష్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఇదేం తీరు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి రోజు ప్రజా పాలన కార్యక్రమం ఉద్దేశించి ప్రతి రోజు తమ గోడు చెప్పుకుందామని ఎక్కడెక్కడ నుండో నారాయణపేట జిల్లా కలెక్టరు కార్యాలయానికి చేరుకుని వారి సమస్య లను దరఖాస్తులు ఇన్వర్డ్ లో ఇచ్చుకుందాం అని వస్తె బాధితులను కలెక్టరేట్ లో 2వ అంతస్తులో ఉన్న ఇన్వర్డ్ కి వెళ్ళకుండా ద్వారపాలకులుగా గేట్ దగ్గర అడ్డుకుంటున్నారంటూ సుదూర ప్రాంతాల నుండి వస్తె అధికారులను కలవానివ్వడం లేదని పైకి వెళ్ళకుండా గేటు దగ్గర అడ్డుకుంటూ ఎంతో ఆశగా వచ్చిన వారికి నిరాశే మిగిలింది అంటూ బాధితులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది ఇన్వర్డ్ కి వెళ్ళిన దరఖాస్తులు ఇవ్వగా దరఖాస్తులకు తీసుకొని వాటికి రసీదులు కూడా ఇవ్వడం లేదని అధికారులు వెంటనే ఇట్టి విషయంలో చొరవ చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వర్క్యూర్ లో 6 తులాల బంగారం 1.5 తులాల వెండి దొంగతనం



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలంలోని వర్క్యూర్ గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున బొజ్జమ్మోల సుజాత వైఫ్ ఆఫ్ బసంత్ రెడ్డి ఇంటిలో దొంగతనం జరిగినదని మాగనూరు ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం బి.సుజాత తన బావ లక్ష్మారెడ్డి చనిపోయినందున దిన కార్యక్రమాల్లో భాగంగా సుజాత వారి ఇంటికి వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో బీరువాలో దాచిన 6తులాల బంగారము 1.5 తులాల వెండి 300 కాయిన్స్ రూపాయలు దొంగలించారని వారు తెలిపారు. సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# యోగ నిత్య జీవితంలో ఒక భాగం కావాలి

- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి
- ప్రతిరోజూ యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చు
- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి







**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** యోగ అనేది నిత్య జీవితంలో ఒక భాగం కావాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా అయిష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ సనాతన కాలం నుండి భారత దేశంలో ప్రతిరోజూ మన భారతీయులు చేసే యోగా ఆసనాలు నేడు ప్రపంచ ప్రాచుర్యం పొంది ప్రపంచ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నిత్యం యోగా ద్వారా ఆరోగ్యంతో పాటు మనశ్శాంతి, చురుకుదనం పెరుగుతుందన్నారు. యోగా చేసే విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు వారు నిత్య జీవితం లో చేసే పనుల్లో చాలా చురుకుగా ఉంటారని అన్నారు. గర్భిణీలు యోగా చేయడంద్వారా సుఖ ప్రసవాలు జరుగుతాయని డాక్టర్లు చెప్తున్నారన్నారు.ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ విద్యార్థులు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటూ జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. తద్వారా విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు అన్నారు. ఐ.ఐ.టి, ఎన్.ఐ.టి. పెద్ద పెద్ద యూనివర్సిటీల్లో చదవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని విద్యార్థులను సూచించారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ... సాంకేతిక యుగంలో మానసిక ఒత్తిడి, ప్రతి ఒక్కరూ లేచినప్పటి నుండి ఉరుకులు పరుగులతో పనిచేస్తుంటారని తద్వారా ఆరోగ్యం త్వరగా కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. అందువలన ప్రతిరోజూ యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పారు మానసిక ఉల్లాసం పొందవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలని సూచించారు. అనంతరం దాదాపు 40 నిమిషాల పాటు యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ , యూత్ అండ్ స్పోర్ట్స్ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, నేషనల్ కోచ్ మరియు వనపర్తి డిస్ట్రిక్ట్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సుగుణ , ప్రెసిడెంట్ రాంరెడ్డి, వై స్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి విద్యార్థులు పాల్గొని యోగా చేశారు.

## మిషన్ భగీరథ యాప్ సర్వే వేగంగా పూర్తి చేయాలి : కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో మిషన్ భగీరథ యాప్ సర్వే వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఖిల్లా ఘనపూర్ మండల పరిధిలోని ఘనపూర్, జంగమ్మయపల్లి, పామిరెడ్డి పల్లి, సోలిపూర్ గ్రామాలలో మిషన్ భగీరథ సర్వే పనులను, ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిషన్ భగీరథ సర్వే వేగంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందిచడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సర్వే పక్కాగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను సైతం వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మరుగుదొడ్లు, తాగునీరు, లైట్లు తదితర కనీస సౌకర్యాలు పాఠశాలల్లో అందుబాటులోకి తేవాలన్నారు. పంచాయతి రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, ఇంజనీరింగ్ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు కొనసాగిస్తాం - ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు కొనసాగిస్తామని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతి సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణా ఆవశ్యకత గురించి తెలంగాణాలోనే కాకుండా దేశ విదేశాల్లో సైతం ఎన్నో అద్భుత ప్రసంగాలు చేసి ఉద్యమానికి ఊపిరిలూదిన శక్తి జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణ కోసం ఆస్తులనే కాకుండా తన వ్యకిగత ఆనందాలను సుఖాలను కూడా త్యాగం చేసి తుదిశ్వాస విడిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి ఎంపీపీ విజయ్, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి,నరహరి శ్రీనివాసులు, రిజ్వాన్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు షకర్ , వంట భాస్కర్ మోబిన్, సీతారాములు, గాంధీ , వీరేష్ , పూడూరు చిన్నయ్య, వెంకటేష్ , రామచంద్రుడు, శ్రీనివాస్ , మన్యం, పాండు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు సామాగ్రి సేకరణ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు సామాగ్రి సేకరించినట్లు హెచ్ ఎం రమాకాంత్ తెలిపారు కంప్యూటర్స్ ట్రేడ్స కు సంబంధించిన పరికరాలు వ్యవసాయ పనిముట్లు సామాగ్రి సేకరించామని ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు అంకితం చేశామని తెలిపారు పాఠశాలలో ఒకేషనల్ కోర్సులు మరింత పటిష్టంగా నిర్వహించుకోవడానికి ఇది చక్కటి అవకాశం అని హెచ్ ఎం తెలిపారు.

## మళ్లీ నీట్ పరీక్షలు నిర్వహించాలని మన్ననూర్ గ్రామస్తులు విద్యార్థి సంఘాలు రాస్తారోకో



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** ఈరోజు మన్ననూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మరియు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు మన్ననూర్ గ్రామంలో అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి యశ్వంత్, మండల కో ఆప్షన్ మెంబర్ రైహిమ్, పెరుమల వెంకటేశ్వర్లు, వెంకటరమణ, ఎంపిటిసి శ్రీనివాసులు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్, అన్వేష్, ఇస్లావత్ రాజారాం హనుమంత్ రెడ్డి బాలస్వామి, సత్యనారాయణ, కొండపల్లి వెంకటయ్య , సురేష్, బాలయ్య, రవుఫ్, రాజు,శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల క్రీడాకారులు మెరుగైన శిక్షణ - డివైయస్‌ఓ వెంకటేష్ శెట్టి



**మక్తల్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు ఈ నెల 21న మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో మక్తల్ నియోజకవర్గస్థాయి క్రీడా పాఠశాలల కొరకు నాలుగో తరగతిలో ప్రవేశం పొందుటకు బాలబాలికల కు క్రీడా పాఠశాల ఎంపికలను నిర్వహించినట్లు ఎంఈఓ వెంకటయ్య, నిర్వాహ ణ కార్యదర్శి విశ్రాంత పిఈటి బి.గోపాలం విలేకరుల సమావేశంలో తెలిపా రు. ఈ ఎంపికలను జిల్లా డివైయస్‌ఓ వెంకటేష్ శెట్టి ప్రారంభించారు. ఈ క్రీడా పాఠశాల ఎంపికలలో వివిధ పాఠశాలల నుండి బాలబాలికలు యాభై మంది పాల్గొన్నారని బి.గోపాలం తెలిపారు.డివైయస్‌ఓ వెంకటేష్ శెట్టి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్ మండలంలో క్రీడా పాఠశాలల ఎంపికలను నిర్వహించడం అభినందనీయమని, మక్తల్‌లోక్రీడాపాఠశాల కొరకు కోచింగ్ క్యాంపు ఏర్పాటు చేసి బాలబాలికలకు ప్రతిరోజు మెరుగైన శిక్షణ ఇవ్వ డం జరుగుతుందని, అరటి పండ్లను అందజేస్తానని ఆయన తెలిపా రు. ఈ క్రీడా పాఠశాల ఎంపికలలో విశ్రాంత పిఈటి బి.గోపాలం పీఈటీలు అమ్రేష్, రమేష్ ఉపాధ్యాయులుబి.రవికుమార్,బి.దీప,బి.రాజన్న,సాయినాథ్, ఆంజనే యులు,ఆనంద్,యాభైమందిబాలబాలికలువిద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 300 కేజీల నల్ల బెల్లం 50 కేజీల పట్టిక పట్టివేత



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య ఆధ్వర్యం లో గురువారం రాత్రి అచ్చంపేట మండలం హాజీపూర్ వద్ద రూట్ వాచ్ నిర్వహిస్తుండగా స్విఫ్ట్ డిజైర్ వాహనంలో నాటు సారాకు ఉపయోగపడే 300 కేజీల నల్ల బెల్లం, 50 కేజీల పటికి అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని, అట్టి వాహనాన్ని సీజ్ చేయడం చేసామని ఎక్సైజ్ సీఐ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్ల బెల్లం పట్టుకిని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఎస్ఐ సతీష్ కుమార్ సిబ్బంది నవీన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## నూతన జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన విజయేందిర బోయిని కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చాలు అందించి, శుభాకాంక్షలు తెలియజేసిన మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, దేవరకద్ర మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంజిల్ రెడ్డి, దేవరకద్ర మండల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ కళాశాల పెండింగ్ పనులపై అరా తీసిన నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి



**గద్వాల మేజర్ న్యూస్** గద్వాల మండల పరిధిలోని శెట్టి ఆత్మకూరు గ్రామ సమీపంలో నూతన నిర్మిస్తున్న ఐటిఐ కళాశాలను జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తో కలిసి నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి పరిశీలించారు. ఐటిఐ కళాశాల అధికారంతో మాట్లాడుతూ పెండింగ్ పనులపై వివరాలు అడిగి తెలుసుకుని, అక్కడి నుంచి చరవాణి ద్వారా సంప్రదించగా ఆర్.అండ్.బి ఎస్సీ మహబూబ్‌నగర్ నగర్ తో వివరణ ఇస్తూ గతంలో పనులకు కాంట్రాక్టర్ నిర్మించిన పనులను మధ్యలో వదిలిపెట్టి అధికారులు ఎంపి దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో పెండింగ్ పనులపై పూర్తి వివరాలు తెలియజేయాలని సంబధిత శాఖతో మాట్లాడి పెండింగ్ పనులకు పూర్తి చేసేందుకు గాను రీ టెండర్లు జారీ చేసి పనులు పూర్తి కావడానికి కృషి చేస్తామన్నారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,ఐటిఐ కళాశాల అధికారులు ఉన్నారు.

## స్కూలు యాజమాన్యం, డ్రైవర్ లకు రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

### - ఆర్టిఓ మేఘ గాంధీ



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా ఆర్టీవో మేఘ గాంధీ శుక్రవారం స్కూలు యాజమాన్యం, డ్రైవర్ లకు రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. అట్టి కార్యక్రమన్ని ఉద్దేశించి ఆర్టీవో మాట్లాడుతు. పిలవగానే వచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. స్కూలు బస్ యాజమాన్య సదస్సు జరుపుకుంటున్నాం. స్కూలు ఓపెనింగ్ రోజు బ్యాగ్ బుక్ లు డ్రెస్ ఎలా కొత్తగా ఉంటాయో బస్ కూడా అలాగె ఉంచుకోవాలని సూచించారు. పిల్లలే నేటి భవిష్యత్తు కాబట్టి అందరూ స్కూల్ యాజమాన్యం బస్సు లు ఫిట్నెస్ చేయించుకోవాలని పిల్లల సేఫ్టీ ముఖ్యం కాబట్టి కొన్ని పాఠశాలలు ఫిట్నెస్ చేయించుకుంటే, ఇంకా కొన్ని మిగిలి ఉన్నాయి, దాంతో కొన్ని సీజ్ కూడా చేశాము. మిమ్మల్ని నమ్మి తల్లిదండ్రులు ప్రాణం అయిన పిల్లల్ని మీ వెంట పంపిస్తారు కాబట్టి , ఆ నమ్మకం నిలబెట్టుకోవాలని కోరుతున్న అన్నారు. అందుకే బస్ లో అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలని నెలకు ఒక సారి స్కూల్ యాజమాన్యం డ్రైవర్ లకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు,ఆరోగ్య పరీక్షలు చేయిస్తే వారికి కూడా మి పై నమ్మకం ఉండి, ఇంకా మంచిది పనిచేస్తారు. డ్రైవర్ లు కనీసం 5 సంవత్సరాలు అనుభవం ఉన్నవారే ఉండేలా చూసుకోవాలి. పిల్లలను దృష్టిలో పెట్టుకుని ,స్కూల్ టైం అయ్యింది అని తొందరపడి నిర్లక్ష్యం వహించవద్దు, వాళ్ళను సేఫ్ గా ఇంటి నుండి స్కూల్ కు, స్కూల్ నుండి ఇంటికి చేర్చండి. ప్రతి స్కూల్ బస్ లో అటెండర్ ఉండేలా చూసుకోండి. చిన్న పిల్లలకు ఎక్కడం రావడం లేదు బస్ కాబట్టి అటెండర్ లను పెట్టలని. బస్ నడిపేటప్పుడు ఫోన్ మాట్లాడకూడదని, మరి ముఖ్య సమాచారం ఉంటే బస్ పక్కన నిలిపి మాట్లాడండి. యాజమాన్యం బస్ లో డ్రైవర్ సీట్ వెనక డ్రైవర్ ఫోన్ నంబర్, పేరు ఉండేలా చూస్కోవాలి.. యాజమాన్యం ప్రతి నెల బస్ ను గమనిస్తూ , పరీక్షిస్తూ ఉండాలి.అన్ని స్కూల్ యాజమాన్యాలు కలిసి డ్రైవర్ లకు ఉత్తమ డ్రైవర్ అవార్డు లు కూడా ఎదైనా ఫెస్టివల్ లేదా అకేషన్ ఇస్తూ ఉంటే ఇంకా ఉత్సాహంగా పనిచేస్తారు. వారిని గుర్తించాలని, యాజమాన్యం, డ్రైవర్ లు ఖచ్చితంగా నియమ నిబంధనలు పాటించాలని లేకుంటే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని తెలియచేశారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** పౌర్ణమి తిథులలో జ్యేష్ఠ పౌర్ణమికి ఎంతో ప్రాముఖ్యత ఉంది ఈ పర్వదినాన సాగరంలో స్నానం, ప్రవహించే నదుల్లో స్నానాలు చేస్తారు. నిండు చంద్రుడు పౌర్ణమి తిథి వేళ ఏ నక్షత్రంలో ఉంటాడో ఆ మాసానికి ఈ పేరు వచ్చిందని పండితులు చెబుతారు. ఈ నేపథ్యంలో 21 జూన్ 2024 శుక్రవారం నాడు జ్యేష్ఠ పౌర్ణమి లేదా ఏరువాక పున్నమి వచ్చింది. ఈ పవిత్రమైన రోజున వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు రైతులందరూ తమ పొలాల్లో భూమి పూజను చేస్తారు. ఇది అనాది కాలం నుంచి వస్తున్న ఆచారం. ఈ సమయంలో తమ పొలాల్లో ఎద్దులతో నాగలితో దుక్కి దున్నడాన్ని 'ఏరువాక' అంటారు. ఏరు అంటే ఎద్దులను కట్టి దున్నడానికి ఆరంభమని చెబుతారు. ఈ వేడుకను శాస్త్ర పరంగా ప్రారంభిస్తారు అంటే ఈ పర్వదినాన వ్యవసాయ పనులు ప్రారంభించడం అని అర్థం. ఈ సందర్భంగా ఏరువాక పున్నమి రోజునే వ్యవసాయ పనులను ఎందుకు ప్రారంభిస్తారు.. ఏరువాక పౌర్ణమి విశిష్టత ఏరువాక పున్నమిని రైతుల పండుగ అని ఎందుకంటారో తెలుసాఏరువాక పున్నమి వేళ..ఏరువాక పున్నమి వేళ..ఓషధులకి, సస్యానికి అధిపతి అయిన చంద్రుడు జ్యేష్ఠా నక్షత్రానికి చేరువలో ఉన్న తరుణంలో ఏరువాక పూర్ణిమ శుభ ఫలితాలను అందిస్తాడని చాలా మంది నమ్ముతారు. అందుకే జ్యేష్ఠ పూర్ణిమ నాడు మొదటిసారి పొలాన్ని దున్నుతారు. ఏరువాక పూర్ణిమను సీతాయజ్ఞం అని సంస్కృతంలో ఉద్వృషభ యజ్ఞం అని, కన్నడంలో కారణి పబ్బం అని జరుపుకుంటారు.భూమాతకు ప్రత్యేక పూజలు..భూమాతకు ప్రత్యేక పూజలు..జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, జ్యేష్ఠ నక్షత్రం వేళ నాగలి సారించి పనులు ప్రారంభించడానికి మంచి రోజుగా భావిస్తారు. అందుకే వర్ష బ్బుతువు ప్రారంభం కాగానే, రైతులు ఉదయమే ఎడ్లను శుభ్రం చేసి, వాటి కొమ్ములకు రంగులు పూసి గజ్జెలు, పూలతో అలంకరించి కట్టేకాడిని ధూప దీప నైవేద్యాలతో పూజిస్తారు. అనంతరం కాడెద్దులకు ప్రత్యేక పూజలు నిర్వహించి బొబ్బట్లు తినిపిస్తారు. పొలానికి వెళ్లి భూమాతకు ఆరాధిస్తారు. అలాగే ఏరువాక పున్నమి రోజున సాయంకాలం వేళ రంగు రంగుల బట్టలతో ఎడ్లను అలంకరించి, డప్పులు, మేళతాళాలతో ఊరేగిస్తారు. అనంతరం ఎడ్లు అంటు రోగాల బారిన పడకుండా వాటికి ఆయుర్వేద మందులను, నూనెలను తాగిస్తారు.

## గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఎస్పీ



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ మండలం లోని గగ్గలపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం జె ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు మరియు వృద్ధులు ఇటువంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారురాబోయే రోజుల్లో వర్షాకాలం ఉండడం వల్ల సీజన్ రోగాలు వచ్చే ప్రమాదం ఉందని కానీ జాగ్రత్తగా చూసుకోవాలని వృద్ధులకు సూచనలు ఇచ్చారు ప్రజలు వైద్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని ఆయన సూచించారు జె ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన జె ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు జముల సతీష్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహించాలని పోలీస్ డిపార్ట్మెంట్ కూడా పూర్తి సహాయ సహకారాలను అందిస్తూ ప్రతి ఒక్కరికి మంచి వైద్యం అందే విధంగా కృషి చేద్దామని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జెఎస్ఆర్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ బుచ్చన్న, వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి రామకృష్ణ, యశోద హాస్పిటల్ వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు 500 మంది వైద్య పరీక్ష చేయించుకున్నట్టు జె ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎల్ ఎన్ జమ్మల సతీష్ తెలిపారు.

## వేణుగోపాలస్వామి ఆలయ కళ్యాణమంటప పనులు ప్రారంభం



**మక్తల్ మేజర్‌న్యూస్:** మఖ్తల్‌పట్టణంలోనివేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా.. శుక్రవారం ఆలయంలో కళ్యాణమంటప పనులను ఆలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరామ్ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి దంపతులు పూజలు చేసి కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ... ఇప్పటికే ప్రధాన ఆలయ పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయని, ఆలయ కళ్యాణమంటప పనులను సైతం త్వరగా పూర్తి చేసి, సాధ్యమైనంత వేగంగా ఆలయ పునర్నిర్మాణ పనులను పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నేతలు కట్టా సురేష్ గుప్తా, కావలి శ్రీహరి, కావలి ఆంజనేయులు, మామిళ్ల కిష్టప్ప, తిరుపతి నర్సిములు,కట్టా వెంకటేష్,కర్ని గోపి, మామిళ్ల బుగ్గప్ప, అంజి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

శనివారం
22 జూన్ 2024

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల భాజపా ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా నిర్వాహక కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా విద్యార్థులు రోజు యోగా చేయడం వలన వత్తిడి తగ్గి శారీరకంగా మానసికంగా ఉల్లాసం చేకూరుతుందని జ్ఞాపకశక్తి పెరుగుతుందని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో యోగా గురుజి రామాంజనేయులు బిజెపి నాయకులు రాజేశ్వర్ తిరుపతి లాలు సెయింట్ మేరీస్ ఉపాధ్యాయులు రవి కుమార్, శినీష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** యోగా దినోత్సవం సందర్భంగా తపోవన్ పాఠశాలలో యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వర్కుటీ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యోగా అనేది భారతీయ పురాతనమైన మహర్షులు అందించిన కళ అని, ప్రపంచవ్యాప్తంగా భారతీయులందరికీ గుర్తింపునిచ్చిన అంశమని, ప్రపంచ ఆరోగ్య సంస్థ యోగాను ఇంటర్నేషనల్ యోగ డేగ జూన్ 21న ప్రకటించడం భారతీయులందరికీ గర్వకారణమని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ నిరంజన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింలు, అమీర్, అనురాధ, సబిహ బేగం, ఉమా, అపర్ణ, పావని, కళ్యాణి, స్వాతి , స్వప్న,శిరీష ,కరిష్మా, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

**గండీడ్ మేజర్ న్యూస్:** ప్రతినిత్యము యోగ సాధన చేస్తూ ఆహారపు అలవాట్లు మార్చుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చు అని గండీడ్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం గండీడ్ మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో ఎన్నో ఒత్తిడిలకు గురై శారీరక,మానసిక వ్యాధులకు లోనవుతున్నారని అన్నారు.యోగను నిత్యం సాధన చేస్తే వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని యోగ సాధన ప్రతిరోజు అలవాటు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరహరి రెడ్డి, ఉపాధ్యక్షులు మల్కయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వెంకటయ్య,నరేష్, శేఖర్, సంగమేశ్వర్, బాలవర్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై యోగ అంటే మనసు శరీరాన్ని ఏకం చేసి ఆరోగ్యాన్ని అందించే సాధనం బరువులు ఎత్తకుండా పరుగులు పెట్టకుండా చేసే వ్యాయామం యోగ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని జీవన శైలిలో భాగం చేసుకోవాలని ప్రపంచానికి చెప్పడమే దీన్ని నేడు అంతర్జాతీయ యోగ దినోత్సవం అంటారు యోగా వలన ఏకాగ్రత మంచి ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు యోగా వలన కలిగే ఉపయోగాలను వివరిస్తూ ఒక అంశంపై ఏకాగ్రత పెరగడానికి యోగాసనంలో చాలా ఉపయోగపడతాయని కావున విద్యార్థులు ప్రతి ఒక్కరూ సూర్యోదయం కన్నా ముందే లేచి యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కిష్టాన్న, ఉప సర్పంచ్ సవరన్న,ఎస్సి మోర్చా లక్ష్మన్న,వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక మండల పరిషత్ పాఠశాల హరిజన్ చెర్రీ నందు ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.. అనంతరం రేవతి మాట్లాడుతూ 'యోగ' అనే పదం సంస్కృతం నుండి ఉద్భవించిందని శరీరం, స్పృహ కలయికకు ప్రతీకగా చేరడం లేదా ఏకం చేయడం అని అర్థమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలవతి,నందు,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని పదో బెటాలియన్ కమాండెంట్ ఎన్ వి సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా ఇంటర్నేషనల్ యోగ డే నిర్వహించారు. మరియు సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్. సాయుధ చైతన్య స్కూల్. మరియు ప్రభుత్వ పాఠశాలల్లో యోగ డేను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ యోగా ప్రతిరోజు చేయడం వలన మనిషి ఆరోగ్యంగా ఉంటూ మానసిక ఉల్లాసాన్ని పొందుతారని తెలియజేశారు ప్రతి ఒక్కరు ఈ యోగాను తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ చౌహన్ ఆర్ ఐ లు రాజారావు, శ్రీధర్. వెంకటేశ్వర్లు , ఆర్ పి సింగ్, గోపాల్ ఇతర అధికారులు సిబ్బంది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఐజ.మేజర్ న్యూస్ :** ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా ఐజ బ్రైట్ స్టార్స్ స్కూల్ విద్యార్థులు యోగ ఆసనాలు బ్రైట్ స్టార్స్ ఉన్నత పాఠశాలలో యోగ సంబరాలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జె పి ఎస్తేరు మేడం మాట్లాడుతూ యోగ అనే పదం సంస్కృతం నుండి పుట్టినది అప్పట్లో దీనిని యుజ్ అనేవారు కాలక్రమేనా ఇది యోగ గా మారింది. దీని అర్థం ఏకం చేయడం లేదా ఒకే దగ్గరకు చేర్చడం . అంటే మనసు శరీరాన్ని ఏకం చేసి ఆరోగ్యాన్ని అందించే సాధనం. బరువులు ఎత్తకుండా పరుగులు పెట్టకుండా చేసే వ్యాయామం యోగా ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని , జీవన శైలిలో భాగం చేసుకోవాలని ప్రపంచానికి చెప్పడమే దీని ఉద్దేశం అని ప్రతి ఒక్క విద్యార్థి కూడా యోగ కార్యక్రమాన్ని ప్రతిరోజు అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

















**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలలో యోగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకొని మండలంలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ క్లైవెన్ మార్క్ ఎన్సిసి ఆఫీసర్ డాక్టర్ ఎం ధర్మరాజు హెచ్ఎం రమాకాంత్ విద్యార్థులు యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు యోగ గురించి వివరించారు యోగ వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలియపరిచారు.

**మక్తల్ మేజర్‌న్యూస్** మక్తల్ మండల పరిధిలోని దాసర్ దొడ్డి ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి భారతీయ యోగ యొక్క విశిష్టతను, ఆవశ్యకతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రవీందర్ రెడ్డి, విదుర్ కుమార్, రామ్ కిరణ్, వరుణ్ కుమార్, మారుతి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** పతంజలి యోగాసమితి, విశ్వ మానవత సమస్త ఆద్వర్యంలో ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ఆర్‌గార్డెన్‌లో పదవ అంతర్జాతీయ యోగా డే శుక్రవారము ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా. నారాయణపేట వాసులు పతంజలి యోగ సభ్యులు కలిసి. యోగాసనాలతో ప్రారంభం చేసి అదేవిధంగా దేవయజ్ఞం జరిపినారు. ఇట్టి కార్యక్రమం ఉద్దేశించి విద్యార్థులకు వేసవిలో 40 రోజులపాటు యోగ శిక్షణ ఇవ్వడం జరిగినదని యోగా అంటే బరువు తగ్గడం కాదు. అంతకుమించిన మానసిక వికాసం. అనేకానేక ఆరోగ్య ప్రయోజనాల సమ్మేళనం. విద్యార్థులు, మహిళలు కూడా యోగాసనాలు ప్రదర్శించారు. నారాయణపేట మొత్తం స్కూళ్లలో యోగ నుంచి లాభాలు ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపినారు. యోగ ప్రదర్శించిన విద్యార్థులకు విశ్వ మానవత సమస్త ముఖ్య అతిథుల చేతుల మీదగా కార్తీక అనే చిన్నారి ప్రశంసపంత్రం అందుకోవడం జరిగింది. ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథులు సినియర్ రాష్ట్ర నాయకులు నాగరావు నామోజి, బిజెపి జిల్లా అధ్యక్షులు పడకులా శ్రీనివాసులు, పతంజలి యోగ అధ్యక్షులు సురేష్, శివ కుమార్, బలివీర్, యశ్వంత్, మల్లు, రాణి లహోటి, ఎం వెంకటేష్ యాదవ్, డి.శ్రీనివాసులు, సంజీవరెడ్డి, బాలప్ప తదితరులు పాల్గొని పతంజలి పదవ అంతర్జాతీయ యోగాడేను విజయవంతం చేయడం జరిగినది.

**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** ప్రపంచ 10వ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా పోలీస్ పరేడ్ మైదానం నందు ఏర్పాటుచేసిన యోగా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొని సిబ్బందితో కలిసి యోగా నిర్వహించారు. మొదటగా యోగా శిక్షకుడు సురేష్ యోగ ను సిబ్బందికి తెలియజేస్తూ, సూర్య నమస్కారాలు, ప్రాణాయామము, ఆసనములు సిబ్బంది ద్వారా చేయించడం జరిగింది. యోగా దినోత్సవంలో భాగంగా జిల్లా ఎస్పీ తో సహా సిబ్బంది అందరూ వివిధ రకాల ఆసనములు, వివిధ రకాల ప్రాణాయాములు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేంద్రుడు, డిసిఆర్బి , డీఎస్పీ మహేష్, సిఐలు రామ్ లాల్, శివ శంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివశంకర్ పోలీసులు, ఆర్మడు రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

**మాగనూరు మేజర్ న్యూస్ :** మానవునికి సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా తప్పనిసరి అని మక్తల్ సారాయి హనుమంతు పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా మాగనూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన యోగా కార్యక్రమానికి ముఖ్య వక్తగ హాజరై ఆయన మాట్లాడారు, ఈ కార్యక్రమంలో మాగనూరు మండల బిజెపి అధ్యక్షులు గొల్ల నారాయణ, కార్యదర్శి అశోక్ గౌడ్, సింగల్ విండో మాజీ డైరెక్టర్ లింగప్ప, రమేష్ గౌడ్, బాలరాజు, పూజారి ప్రభు, రాంగోపాల్ శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** అమ్రాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అమరేశ్వర స్వామి దేవాలయము ముందు యోగ ఆసనాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యోగా ఆసనాలతో శారీరక దృఢత్వం మానసిక వికాసం దృఢంగా ఉంటుంది అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గోలి రాజు బిజెపి సీనియర్ నాయకులు ఎలిజాల చంద్రయ్య భోగరాజు శంకర్ నోముల శంకర్ గౌడ్ మొగిలి గణేష్ కంచర్ల శివ నల్లగంతుల రాఖి భోగరాజు అంజి రసర్ల లోకేష్ కంచర్ల ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా కోర్టు ఆవరణలో శుక్రవారం ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రెటరీసబిత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మౌనిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, శ్రీనిధి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, యోగా గురువులు సుదర్శన్ యాదగిరి కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసుల దాడులలో 13,650/- విలువగల ప్రభుత్వ నిషేధిత గుట్కాల పట్టివేత



**మరికల్ మేజర్‌న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో బాలాజీ కిరాణం లో టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి 13,650/-రూపాయల విలువ గల ప్రభుత్వ నిషేధిత అంబర్, జార్థ, గుట్కా ప్యాకెట్లు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి బాలాజీ కిరాణం ఓనర్ రాఘవేందర్ శెట్టి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై మురళి తెలిపారు. మరికల్ మండలం కేంద్ర పరిధిలో ప్రభుత్వ నిషేధిత గుట్కాలు ఎవరైనా అమ్మిన, రవాణా చేసిన, నిల్వ ఉంచిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## అక్రమంగా మొర్రం తరలింపు ట్రాక్టర్లను పట్టుకున్న రెవెన్యూ అధికారులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి గ్రామంలో శుక్రవారం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా మొర్రం తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్నాథ్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని అక్రమంగా మొర్రం తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్ల ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించి వాటిపై కేసు నమోదు చేయకపోవడం గమనార్హం ఈ విషయం పై తహశీల్దార్ ను వివరణ కోరగా మొర్రం తరలిస్తున్న ట్రాక్టర్ల యాజమానుల పూర్తి వివరాలు తెలియకపోవడంతో స్టేషన్లో పోలీస్ ఆధీనంలో ఉంచామని వివరాలు తెలిసిన వెంటనే ఆ ట్రాక్టర్ యాజమానుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ దయకర్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి, ఇసుక , మొర్రం తరలించినట్లయితే వారిపై కఠన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా బి.ఆర్.ఎస్.భీమా చెక్ అందజేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని గౌరీదేవిపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త కురుపాల మల్లయ్య ఇటీవలె రోడ్ ప్రమాదంలో మరణించారు. బి ఆర్ ఎస్ నమ్ముకున్న వారి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటాం అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అని తెలిపారు.మల్లయ్య మృతికి పార్టీ తరపున ఇన్స్యూరెన్స్ రెండు లక్షల రూపాయల చెక్ మంజూరు అయింది. ఆ చెక్ ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం గౌరీదేవిపల్లి గ్రామానికి వెళ్ళి మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ,మల్లయ్య భార్య సైదమ్మ కు అందజేశారు.బాధిత కుటుంబానికి అండగా నిలిచిన నిరంజన్ రెడ్డి కి మల్లయ్య సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి బీమయ్య,ఎంపీపీ సేనాపతి, పార్టీ మండల నాయకులు శివరాం రెడ్డి, గ్రామ నాయకులు సురేందర్ రెడ్డి,శేషిదర్ రెడ్డి, తిరుపతయ్య, రామకృష్ణ, మాసయ్య,రాజు, వెంకటయ్య, శివరాం రెడ్డి పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డా. భవాని రెడ్డి



**మదనాపురం, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ భవాని రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని దంతనూరు గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు టైఫాయిడ్, మలేరియా , డెంగ్యూ వంటి వ్యాధుల భారిన పడకుండా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ జి (సీ హెచ్ వో) , కుమార స్వామి (ఏఎంవో), ప్రమీల (సూపర్వైజర్), సురేష్ గౌడ్ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరువాక పౌర్ణమి సందర్భంగా చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారికి అభిషేకం

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని చౌడేశ్వరి ఆలయంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఉదయం అమ్మవారికి, గణపతి, కుమారస్వామికి అభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా కుంకుమార్చన కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజలు చేశారు. ఆలయ అర్చకులు శివకుమార్ ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం, హారతులు సమర్పించి పూజలు నిర్వహించారు . అనంతరం చౌడేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి అమ్మవారిపై ఉన్న భక్తిని చాటుకున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా యునానీ ప్రభుత్వ దవాఖాన భవనం ముందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు, అనంతరం యోగా షెడ్డునందు డాక్టర్ యశోద, నర్సింగ్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో గర్భవతులకు సాధారణ కాన్పు కు దోహదపడే యోగ ఆసనాలను చేయించారు, యోగ ప్రాముఖ్యతను వివరిస్తూ, గర్భవతులు ఏ యే నెలలలో ఏ రకమైన ఆసనాలను చేస్తే వారికి ఉపయోగకరంగా ఉంటాయో పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ లు స్వర్ణలత, యశోద, పాండురంగ, నర్సింగ్ ఆఫీసర్స్ ప్రభావతి, వెంకటలక్ష్మి, బాలమణి, ఆయుష్ విభాగం సిబ్బంది, ఖలీల్, ఉర్ రెహమాన్, వెంకటేష్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ వారు కలెక్టరేట్ ఆవరణ లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు జ్యోతి ప్రజ్వలన కావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదనపు కలెక్టర్ కే సీతారామరావు, డిఎంహెచ్వో సుధాకర్ లాల్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆయుష్ వైద్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు నేటి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు.









**పెంట్లవెల్లి మేజర్ న్యూస్:** యోగాను నిత్యజీవితంలో ఒక భాగం చేసుకోండి ఈరోజు అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కొల్లాపూర్ మున్సిఫ్ కోర్ట్ మరియు యోగా సెంటర్ యందు అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకోవాలని యోగ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ పతాంజలి యోగ జిల్లా అధ్యక్షులు అల్వాల్ అర్జున్ గౌడ్ ప్రతినిత్యం అనేక సమస్యలతో శతమాతమవుతున్న ప్రజలు ప్రశాంతత కోసం ఆరోగ్యం కోసం దేశ సమగ్రత కోసం భారతదేశం ఇచ్చినటువంటి గొప్ప సంపద యోగా ఆ యోగాను నేడు ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా మనము ప్రతి నిత్యము యోగాను అలవాటు చేసుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలియజేశారు కోర్టు కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా జడ్జ్ శ్రీనిధి మేడమ్ బార్ అసోసియేషన్ అడ్వకేట్ సిబ్బంది పాల్గొన్నారు అదేవిధంగా యోగ భవనం యందు జరిగిన కార్యక్రమంలో యోగ సభ్యులు పాల్గొన్నారు పెంట్లవెల్లి పాఠశాల యందు విద్యార్థులకు అనేక ఆసనాలు సూర్య నమస్కారాలు ప్రాణాయామం ప్రాముఖ్యత తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు అనంతరం సన్మానించారు.

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని యోగా నిర్వాహకులు ఎర్ర గిన్నెల రవికుమార్ అన్నారు. శుక్రవారం“ అంతర్జాతీయ యోగా దినోత్సవం” సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ ప్రాంగణంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా నిర్వాహకులు సంఘీ శెట్టి చంద్రశేఖర్, వై రవికుమార్, సాయిబాబు, ఉమాపతి, వెంకటరెడ్డి, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## చెంచు మహిళా ఈశ్వరమ్మను చిత్రహింసలు పెట్టిన దోషులను కఠినంగా శిక్షించాలి

### - ఈశ్వర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని చెంచుగూడెంలో జీవిస్తున్న చెంచు ఈశ్వరమ్మను చిత్రహింసలు పెట్టిన దోషులనుకఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పెంట్లవెల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయ ఆవరణంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఆ సందర్భంగాఈశ్వర్ మాట్లాడుతూ కొల్లాపూర్ మండలంమొల్ల చింతపల్లి గ్రామంలో చెంచు మహిళా ఈశ్వరమ్మ పై సమాజం తలదించుకునే విధంగా ఆమెపై దాడి చేసిన బండి వెంకటేష్, బండి శివ, సలేశ్వరంలను కఠినంగా శిక్షించి, ఎస్సీ ఎస్టీ నిరోధక చట్టాన్ని ప్రయోగించాలని డిమాండు చేశారు. నిరుపేద చెంచు చెందిన మహిళపై అతి దారుణంగా అత్యాచారానికి పాల్పడే విధంగా వ్యవహరిస్తూ ఆమెపై రాత్రి 12 గంటలకు అందరు నిద్రిస్తున్న సమయంలో పచ్చిమిర్చి కారం తీసుకొచ్చి ఆమె శరీర భాగాలపై నా రాస్తూ కంట్లో కారం చల్లి విపరీతంగా కొట్టడం జరిగింది. అంతటితో ఆగకుండా పెట్రోల్ పోసి నిప్పంటించే ప్రయత్నం చేశారు. ఆమెను చిత్రహింసలు పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈశ్వరమ్మ పొలాన్ని కౌలుకు తీసుకొని పంటలు పండించుకుంటూ ఆమె చేత వెట్టి చాకిరి చేయించుకొని ఇంత దారుణానికి తెగబడడం ఎంత దుర్మార్గమైన చర్య అని ఇలాంటి సంఘటనను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే గిరిజన మహిళ ఈశ్వరమ్మకు న్యాయం చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఆమెకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి అన్ని విధాల ఆదుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు, ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, మహిళా సంఘం నాయకులు మల్లేశ్వరమ్మ, మహాలక్ష్మి, ఓంకార్ అమ్మ, చిట్టెమ్మ, సిఐటియు నాయకులు తిమ్మ స్వామి, శ్రీనివాసులు, సురేష్,చిట్టెమ్మ, కెవిపిఎస్ నాయకులు లక్ష్మయ్య, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల తరలింపులో డ్రైవర్ పై కేసు నమోదు : రాజాపూర్ ఎస్ఐ రవి నాయక్





**రాజాపూర్, మేజర్ న్యూస్:** షాద్ నగర్ నుండి జడ్చర్ల వైపు గురువారం రాత్రి ఓ భారీ లారీలో పశువులను తరలిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు రాజపూర్ ఎస్ఐ రవి నాయక్ తెలిపారు. గురువారం రాత్రి 10 గంటలు దాటిన తర్వాత ఓ లారీలో 31 పశువులను జడ్చర్ల వైపు తరలిస్తుండగా రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు వ్యక్తులు ఆ వాహనాన్ని రోడ్డుపై ఆపి గొడవకు దిగారు అనే సమాచారం రావడంతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఆ పశువులను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అక్కడి నుంచి గోశాలకు తరలించి సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే రాత్రి సమయంలో ఆ పశువుల లారీని ఆపి డ్రైవర్ పై దాడికి పాల్పడిన రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు వ్యక్తులపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. తమ ఇష్టానుసారం రోడ్లపైకి వచ్చి వాహనాలను ఆపి డ్రైవర్ల పై దాడులకు పాల్పడి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఏవైనా సంఘటనలు జరిగితే ముందుగా పోలీసువారికి సమాచారం ఇవ్వాలని, ఇష్టానుసారం వ్యవహరిస్తే సంబంధికులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ రవి నాయక్ హెచ్చరించారు.

## పర్యావరణ పరిరక్షణకై నేడు పాదయాత్ర - సాగర్ స్నేక్ సొసైటీ వ్యవస్థాపకులు చీర్ల కృష్ణసాగర్



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ కొరకై సాగర్ స్నేక్ సొసైటీ వ్యవస్థాపకులు చీర్ల కృష్ణసాగర్ నేడు అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు వనపర్తి జిల్లా స్నేక్ సొసైటీ అధ్యక్షులు చీర్ల కృష్ణ సాగర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను పాములు పట్టి మిమ్మల్ని రక్షిస్తా, మీరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఆయన అన్నారు. మొక్కలు నాటితే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఆయన తెలిపారు. శనివారం చేపట్టిన పాదయాత్రకు పర్యావరణ ప్రేమికులు , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## దేవరకద్రకు డిగ్రీ కళాశాల మంజూరు



**మహాబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** గత ఎన్నికల సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నిలబెట్టుకున్నారు. ఈ విద్యా సంవత్సరం (2024 - 2025) లోనే దేవరకద్ర కు డిగ్రీ కళాశాల మంజూరు చేయించి, విద్యారంగం పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకున్నారు ఎమ్మెల్యే. జియంఆర్ .గతంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా దేవరకద్ర నియోజకవర్గం లో ఎన్నికల నినాదంగా మిగిలిపోయిన డిగ్రీ కళాశాలను మంజూరు చేయించి ఈ ప్రాంత విద్యార్థుల కలను నెరవేర్చారు ఎమ్మెల్యే జియంఆర్. రాష్ట్ర సచివాలయంలో డిగ్రీ కాలేజీ అనుమతులకు సంబంధించిన జీవో కాపీని విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేష్ చేతుల మీదుగా ఎమ్మెల్యే అందుకున్నారు. దేవరకద్ర నియోజకవర్గానికి డిగ్రీ కళాశాలను మంజూరు చేయించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికు, డిగ్రీ కళాశాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆర్థిక అనుమతులు ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కు, అధికారులకు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి , టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్యాలయన్ని సందర్శించిన అదనపు కలెక్టర్




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని మునిసిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన ప్రత్యేక కౌంటర్ , కార్యక్రమాలను పని తీరును అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ శుక్రవారం పరిశీలించారు. ప్రజాపాలన ద్వారా అందిన దరఖాస్తులను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అనంతరం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వారి దగ్గర మాట్లాడి దరఖాస్తు పత్రాలను పరిశీలించి సమస్యను అడిగి తెలుకున్నారు. మున్సిపాలిటీ ఆవరణలో నిర్మిస్తున్న మహిళల మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గృహ విద్యుత్ వినియోగదారులకు గృహ జ్యోతి పథకంలో భాగంగా జీరో బిల్ రాని వారు నారాయణపేట మున్సిపాల్టీలో దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సునీత తెలిపారు. మీటర్ నంబర్, ప్రజాపాలన దరఖాస్తు రశీదు, అధార్ కార్డు జీరాక్స్ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తులు స్వీకరించేందుకు మున్సిపాల్టీలో ప్రజాపాలన ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## గత ప్రభుత్వం హయాంలో అన్యాక్రాంతమైన ప్రజా ఆస్తులను, భూములను ప్రజలకే అంకితం చేస్తాం

### - నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి




**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గతప్రభుత్వం హయాంలో అన్యాక్రాంతమైన ప్రజా ఆస్తులను,భూములను ప్రజలకే అంకితం చేస్తామని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీగా గెలిచి తొలిసారి శుక్రవారం వనపర్తి నియోజకవర్గంకు విచ్చేసిన డాక్టర్ మల్లురవి కి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి , బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విజయోత్సవ సభకు ముఖ్య అతిధిగా ఎంపీ డాక్టర్ మల్లు రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల్లో ప్రజలను ఎంత ప్రలోభపెట్టిన, తమపై నమ్మకం ఉంచి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలో కూడా ఇదే విధనంగా స్పష్టమైన మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యా, వైద్యం, సాగునీరు, ఉపాధి రంగాలకు ప్రాధాన్యతనిస్తూ కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను తెచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం సామాన్య పౌరుల హక్కులను కాలరాసేలా ప్రజాస్వామ్యం పేరుతో ప్రజా ధనం, ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టిందని ఆయన విమర్శించారు. బీఅర్ఎస్ పార్టీ మునిగిపోతున్న పడవ అనీ, ఆ పార్టీ సీనియర్ నాయకులు మాజీ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికలో గెలిచిన 39 మంది ఎమ్మెల్యేలలో సుమారు 27 మంది ఎమ్మెల్యేలు ఇతర నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముఖంగా ఉన్నారని ఆయన తెలిపారు. రాజకీయ భవిష్యత్ లేకుండా బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయమన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజాస్వామ్యంకు వ్యతిరేకంగా ఎటువంటి సిద్ధాంతం లేని నియంత్రుత్వ పరిపాలను చోటుండదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పుట్టపాక మహేష్, పాకనాటి కృష్ణ, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, బ్రహం, ఎంపీపీ కిచ్చా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శంకర్ ప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లు పోషన్ ట్రాకర్ యాప్ పై అవగాహన కలిగుండాలి

### - జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్ పోషన్ ట్రాకర్ ఎన్ హెచ్ టి ఎస్ ఆప్ లపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆస్పిరేషనల్ బ్లాక్ గట్టు మండలం అంగన్వాడి టీచర్లకు పోషన్ ట్రాకర్, ఎన్ హెచ్ టి ఎస్ యాప్ లలో అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అంగన్వాడి టీచర్లు అందరూ పోషన్ ట్రాకర్, ఎన్ హెచ్ టి ఎస్ యాప్ లపై అవగాహన కలిగి ఉండాలని, రోజువారి కార్యక్రమాలను యాప్ లో నమోదు చేయాలని, ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. ఇండికేటర్స్ ఖచ్చితంగా పురోగతిని పెంచే విధంగా కృషి చేయాలని, ఇండికేటర్లపై చాట్ల ద్వారా సెంటర్ యొక్క ప్రగతిని బట్టి టీచర్స్ కి గ్రూప్ డిస్కషన్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం రోజు వారి నివేదికలను తప్పనిసరిగా యాప్ లలో నమోదు చేయాలని సిడిపిఓ కమలాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కమలాదేవి, డి డబ్ల్యు ఓ ట్రైనింగ్ శిక్షకులు రఘు, కళ్యాణ్ మరియు సూపర్వైజర్లతో పాటు ఏబిపి కోఆర్డినేటర్ ఆఫ్సర్ పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ సుజాత

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రం నుండి మల్లేపల్లి రోడ్డులో గల పౌల్ట్రీ ఫాం సమీపంలో విద్యుత్ తీగలు వేలాడుతూ రైతుల పాలిట యమ పాషాలుగా మారాయనే శీర్షికన ఈనెల 18వ తేదీన సూర్య దినపత్రికలో ప్రచురించడం జరిగింది. ఈ విషయమై 18వ తేదీన రాజాపూర్ మండల విద్యుత్ శాఖ ఏఈని వివరణ కోరగా తమ కార్యాలయ సిబ్బంది ద్వారా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయిస్తానని హామీ ఇచ్చారు. తాను ఇచ్చిన హామీని గురువారం సాయంత్రం నెరవేర్చానని తమ కార్యాలయ సిబ్బందిని పంపించి వేలాడుతున్న విద్యుత్ తీగలు సరి చేయించినట్లు ఆమె తెలిపారు. మండలంలోని మరికొన్ని చోట్ల విద్యుత్ తీగలు వేలాడుతున్నాయన్న సమాచారం తన దృష్టికి వచ్చిందని వాటిని కూడా సరి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ సుజాత సూర్య పత్రిక ప్రతినిధితో ఫోన్లో తెలిపారు. తమ పొలంలో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయడం పట్ల విద్యుత్ శాఖ ఏఈ సుజాతకు రైతు మల్లయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఉపాధ్యాయులందరూ సమయ పాలన పాటించాలి

### - పలు పాఠశాలల ఆకస్మిక తనిఖీ - జిల్లా విద్యాధికారి గోవిందరాజు





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజు అన్నారు. తెల్కపల్లి మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల రాంరెడ్డిపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెల్కపల్లి మరియు మండల విద్యా వనరుల కేంద్రం, భవిత విలీన విద్యా వనరుల కేంద్రాలను శుక్రవారం జిల్లా విద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల పట్ల ఎవరైనా అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆయా పాఠశాలకు సంబంధించిన వివిధ రకాల రికార్డులను మరియు ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదివే ప్రతి ఒక్క విద్యార్థికి ఉచిత పాఠ్య పుస్తకాలను మరియు నోటు పుస్తకాలను మరియు ఏకరూప దుస్తులను తప్పనిసరిగా అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం తరగతి వారిగా విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచిగా చదివి 100% ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. భవిత విలీన విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించి అక్కడ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందిస్తున్న సేవలను గురించి ఐఈఆర్పీలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. అదే విధంగా రోజువారిగా మధ్యాహ్న భోజనం తిన్న విద్యార్థుల సంఖ్యను ప్రధానోపాధ్యాయులు మొబైల్ యాప్ ద్వారా ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల లోపు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మరియు మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది కాశీనాథ్, వెంకటేష్ మరియు ఐఈఆర్పీలు రాజవర్ధన్ రెడ్డి, బాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903